క్లుప్తంగా

నరసింహ స్వామి ఆలయ మెట్ల మార్గంలో రేకుల షెడ్


భూమిపూజ చేస్తున్న డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి

సింగరాయకొండ (జరుగుమల్లి): పాత సింగరాయకొండలోని వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. దేవస్థానం దక్షిణం వైపు మెట్ల మార్గానికి బుధవారం ఉదయం డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ.14 లక్షల సొంత నిధులతో షెడ్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పామర్తి మాధవరావు, ఈఓ పి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రతాపురెడ్డికి ఘనంగా వీడ్కోలు


మెడికల్ అధికారిని సన్మానిస్తున్న వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు

హనుమంతునిపాడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల మెడికల్ అధికారి మూరక ప్రతాపురెడ్డికి ఆరోగ్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశాలు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ సందీప్ మాట్లాడుతూ ఇక్కడ గత 5 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న మెడికల్ అధికారి ప్రతాపురెడ్డి పీజీ కోర్సు నిమిత్తం వెళ్తున్నారని తెలిపారు. ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఎం కేవీ చెన్నయ్య, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి

సింగరాయకొండ (జరుగుమల్లి): గ్రామీణ ప్రాంతాల ఔత్సాహిక క్రీడాకారులను ఢిల్లీ స్థాయికి ఎదిగేలా చేయడమే లక్ష్యంగా పీసీఎల్ మాగుంట ప్రకాశం క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యుడు వెంకటాద్రి రెడ్డి, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, రాఘవరెడ్డి యూత్ ఫోర్స్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పాల్గొన్నారు. నైపుణ్యం ఉన్న గ్రామీణ క్రీడాకారులను గుర్తించి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు మాగుంట కుటుంబం ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే జట్లు ప్రవేశ రుసుం చెల్లించాల్సిన పనిలేదని చెప్పారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, జరుగుమల్లి మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారాయణ, పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు శీలం రాము, సలీం బాషా, కిషోర్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు

పామూరు: బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ జి.కరుణకుమారి, జిల్లా ఎస్బీసీసీ కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో, స్థానిక సచివాలయంలో బుధవారం సాయంత్రం బాల్యవివాహాల నియంత్రణ, బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలపై విద్యార్థినులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సయ్యద్ ఇసాక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

పామూరు: విద్యార్థులకు అర్థమయ్యే సులభతర పద్ధతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని మండల విద్యాశాఖాధికారి గరికపాటి కరుణకుమారి సూచించారు. మండలంలోని మార్కొండాపురం జెడ్పీహెచ్‌ఎస్, ఇనిమెర్ల ఎంపీయూపీ పాఠశాలల్లో బుధవారం స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాలు జరిగాయి.

సిఫార్సు చేసిన వంగడాలనే సాగు చేయాలి

టంగుటూరు: పొగాకు రైతులందరూ పొగాకు బోర్డు, సీటీఆర్ఐ సిఫార్సు చేసిన వంగడాలనే సాగు చేయాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో రైతులకు పొగాకు పంట ఉత్పత్తి నియంత్రణ, పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణాధికారి మాట్లాడుతూ.. డిసెంబర్ 4వ తేదీలోగా రూ.400 అపరాధ రుసుంతో బ్యార్నీ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవచ్చని చెప్పారు. బ్యార్నీ సంబంధిత వివరాలతో డిక్లరేషన్ ఫాంను వేలం కేంద్రంలో అందజేయాలని సూచించారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి


కనిగిరిలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్


నందనవనంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ బలరామిరెడ్డి

- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ మళ్లీ రావాలి
- కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్
- కనిగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఘనంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు

కనిగిరి రూరల్: రాష్ట్రంలో నవరత్నాల సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే మళ్లీ మళ్లీ రావాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ పిలుపునిచ్చారు. స్థానిక 3వ సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ వై.దేవరాజ్, వైస్ చైర్మన్ మాణిక్యరావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ చమ్మిడిశెట్టి శ్రీనివాసులనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గఫార్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నట్లు చెప్పారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లే, పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతిగోవర్ధన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అబ్రహంలింకన్, సీహెచ్ కిషోర్, కౌన్సిలర్లు అరుణోదర్, దాసరి మురళి, బొట్టు శ్రీను, తొగురు పిచ్చయ్య, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, స్థానిక నాయకులు, గృహ సారథులు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు...

సీఎస్ పురం (పామూరు): పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎంపీడీవో సీహెచ్ రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని పెదగోగులపల్లె గ్రామ సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో లబ్ధిదారులు నాలుగున్నర సంవత్సరాల కాలంలో పొందిన లబ్ధి వివరాలతో కూడిన ప్రదర్శన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కే సుందరరామయ్య, సచివాలయ కన్వీనర్ మిరియం వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు ఎం.అటేలయ్య, వెంకటేశ్వరనాయుడు, నాగరాజు, నరేష్, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో నవరత్నాల వెలుగులు...

వెలిగండ్ల: ప్రతిఇంట్లో సీఎం వైఎస్ జగనన్న అమలు చేసిన నవరత్నాల వెలుగులు విరజిమ్ముతున్నాయని, అందుకే మళ్లీ సీఎంగా వైఎస్ జగనన్నను గెలుపించుకుందామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని పి.రాళ్లపల్లి సచివాలయం పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగనన్న అనే డిజిటల్ బోర్డును ఆవిష్కరించి మెటీరియల్ అందజేశారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెడికల్ బోర్డు రాష్ట్ర సభ్యుడు పెరుగు మురళీకృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ గోనా సుదర్శనం, మోటుపల్లి సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వై.నాగూర్‌యాదవ్, టి.దేవసహాయం, మేడం ఆదిరెడ్డి, టి.నాని, యెలికె నారాయణ, కె.వెంకట్రామయ్య, గోనా జేమ్సు, గంజి రవీంద్ర, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జనరంజక పాలన జగనన్నకే సాధ్యం...

హనుమంతునిపాడు: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ పరిపాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల నుంచి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జనరంజక పాలన అందిస్తున్నారని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, కొనియాడారు. బుధవారం మండల పరిధిలోని నందనవనం గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పరిషపోగు కృపారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతు సంఘ మండల నాయకులు శ్యామల సాంబిరెడ్డి, నోడల్ అధికారి, ఈవోపీఆర్డీ షేక్ షరీఫ్, వైస్ ఎంపీపీ కొదమల బెంజి, గృహసారధుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, మాజీ సర్పంచ్ ఆకుమల్ల నాగబ్రహ్మాచారి, బీసీ సెల్ నాయకులు బి.నరసింహారావు, ఉపసర్పంచ్ ముసలయ్య, గ్రామ పంచాయతీ నాయకులు కోటపాటి రమణారెడ్డి, కార్యదర్శి రమణయ్య, షేక్ నాగూర్, కాశయ్య, గ్రామస్తులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌తోనే సుపరిపాలన...

పీసీ పల్లి: ఏపీకి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమవుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గోవపరపు బొర్రారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతగుంపల్లి సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో అమలైన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. జేసీఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శనం, యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, ఎంపీటీసీ సభ్యుడు భూమిరెడ్డి కొండారెడ్డి, సర్పంచ్ పాలగిరి బాలిరెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షుడు ఉండేల వెంగలరెడ్డి, పార్టీ నాయకులు, గృహ సారథులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం రెండుకళ్లుగా పరిపాలన...

పామూరు: రాష్ట్ర ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జనరంజక పాలన సాగిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నుచ్చుపొదలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు గోళ్ల వెంకటేశ్వర్లు, దారపనేని కొండబాబు అధ్యక్షత వహించగా, సచివాలయంలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో ప్రదర్శన బోర్డ్‌ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈవోపీఆర్డీ కేవీ శ్రీనివాసరావు, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పోతల రమేష్, కోలనీడి రామకృష్ణ, షేక్ షంషూర్, చెనికల శ్రీను, వేముల రాంబాబు, ఖాజారసూల్ బాలిరెడ్డి, శ్రీరాం శ్రీను, నూరిపోగు మాల్యాద్రి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని చౌటపాలెం సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.12.10 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్ అనుమోలు ప్రసాద్, ఎంపీటీసీ కాట్రగడ్డ నరసింగరావు, వద్దిముక్కల సురేష్, దొన్నెముద్దల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని తంగెళ్ల సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం రూ.32.55 కోట్లు ఖర్చు చేసిందని సర్పంచ్ గొబ్బూరి నర్సమ్మ వెంకటేశ్వరరాజు తెలిపారు. సంక్షేమ లబ్ధి బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలోఅభివృద్ధి ముఖ్యమంత్రి తో తోనే సాధ్యం

జరుగుమల్లి: రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంపీపీ బెల్లం నిర్మల పేర్కొన్నారు. మండలంలోని వర్ధినేనివారిపాలెంలో బుధవారం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలకు, సంక్షేమ, అభివృద్ధి పనుల రూపంలో రూ.26.20 కోట్ల లబ్ధి కలిగిందని ఎంపిపి వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, మండల వైఎస్సార్ సీపీ మాజీ కన్వీనరు గాలి మాల్యాద్రి, ఎస్ఎస్.ఖండ్రిక సర్పంచ్ బొట్లగుంట మాల్యాద్రి, నోడల్ అధికారి ఎం.అంజలీదేవి, సచివాలయ కార్యదర్శి పోకూరి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

సింగరాయకొండ (జరుగుమల్లి): సింగరాయకొండ మండలంలోని శానంపూడి గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.26.50 కోట్లు వెచ్చించిందని వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పట్టికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బల్లికూర బ్రహ్మయ్య, జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని కందులూరు సచివాలయంలో బుధవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.22.45 కోట్ల లబ్ధి చేకూరిందని రాష్ట్ర సర్పంచుల సంఘ అధ్యక్షుడు ఆనం సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. అనంతరం సంక్షేమ లబ్ధి పట్టికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ, ఉప్పలపాటి రామరాజు, మన్నం వెంకయ్య, పామర్తి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌సుందర్, యు. సత్యనారాయణరాజు, పసుమర్తి ఆనంద్, మద్దులూరి లక్ష్మయ, రామ్మూర్తి రాజు, ఇసాక్, నవాక్, హగ్గయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


తంగెళ్లలో సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


పెదగోగులపల్లెలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, నాయకులు


పి.రాళ్లపల్లిలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి


పీసీ పల్లిలో మాట్లాడుతున్న బొర్రారెడ్డి


నుచ్చుపొదలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్‌లు


కందులూరులో సంక్షేమ పట్టికను ఆవిష్కరిస్తున్న ఆనం సత్యనారాయణరెడ్డి


చౌటపాలెంలో ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తున్న నాయకులు


వర్ధినేనివారిపాలెంలో సంక్షేమ బోర్డు ఆవిష్కరణ


శానంపూడిలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రవికుమార్‌రెడ్డి


భూమి మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

అర్హులందరికీ వ్యవసాయ భూమి

- మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

కనిగిరి రూరల్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ భూమి పంపిణీ చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని కనిగిరి ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గంలోని కనిగిరి, పీసీ పల్లి, వెలిగండ్ల, సీఎస్ పురం మండలాల్లోని 88 మంది లబ్ధిదారులకు 116.95 ఎకరాల భూ పంపిణీ మంజూరు పత్రాలను బుధవారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్వి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ భూమి లేని ప్రతి పేదవాడికి భూమి అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఒక్కో లబ్ధిదారునికి 1.50 ఎకరాల నుంచి 2 ఎకరాల వరకు భూమి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో మరింత మందికి వ్యవసాయ భూమి మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. నిరుపేదల అభ్యున్నతే ధ్యేయంగా నవరత్నాల పథకాలతో దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులంతా రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు ప్రవీణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, నాగూల్ మీరా, పుల్లారావు, ఎస్.వాసు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఎస్.రంగనాయకులరెడ్డి, సర్పంచ్ ధనలక్ష్మి, కే మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ సీఎం.. వైఎస్ జగన్

- కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

కనిగిరి రూరల్: దేశ రాజకీయ చరిత్రలోనే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి మళ్లీ ఆశీర్వదించాలని కోరుతున్న దమ్ము, ధైర్యం గల ఏకైక ఆదర్శ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కనిగిరి ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని చినఇర్లపాడు పంచాయతీలోని కలగట్ల గ్రామంలో బుధవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ నవరత్నాల సంక్షేమ పథకాలతో దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని కొనియాడారు. కరోనా కష్టకాలంలో సైతం ఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్ర ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయన్నారు. పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఊసరవెల్లిలా రంగులు మార్చి ప్రజలను దగా, మోసం చేసే చంద్రబాబును, టీడీపీ నేతలను నమ్మి మోసపోవద్దన్నారు. 600కుపైగా హామీలిచ్చి వాటిని నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను చంద్రబాబు నిలువునా మోసం చేశాడని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో కేవలం పచ్చ చొక్కాలవారికే సంక్షేమ పథకాలు వచ్చేవని తెలిపారు. నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ మాయగాళ్ల ఉచ్చులో పడకుండా ప్రతి అడుగులో మంచి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంకు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్లు అందజేశారు. తొలుత సర్పంచ్ ముద్దా దానమ్మ, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, సంగు వెంకటేశ్వరరెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, ముద్దా బాబు, గుత్తిగంటి విజయబాబు, మోరం బ్రహ్మారెడ్డి, ముద్దా ఇస్రాయేల్, మన్నం జయరావు, జయపాల్‌లు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, బాలగురవయ్య, సోము శ్రీనివాసులరెడ్డి, పలుకూరి జయరావు, ముద్దా రవిబాబు, కిషోర్, ఇజ్రాయేలు, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుర్రా


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

కనిగిరి రూరల్: అన్ని వర్గాల ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని కనిగిరి ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో బుధవారం 8 మంది లబ్ధిదారులకు రూ.6.25 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ పేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ఆరోగ్య రక్షణకు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, జేసీఎస్ పట్టణ, మండల కన్వీనర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, అట్లా రామచంద్రారెడ్డి, సాయి మనోజ్, దాసరి మురళి, సర్పంచ్ మూలే గోవిందరెడ్డి, వీరంరెడ్డిబాబు, కే మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ


సైకిళ్లతో పాఠశాల విద్యార్థులు

కొండపి(జరుగుమల్లి): కొండపి మండలంలోని జాళ్లపాలెం, పీరాపురం నుంచి పెదకళ్లగుంట జెడ్పీ హైస్కూల్‌కు వచ్చే విద్యార్థులు 25 మందికి బుధవారం ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరం(పీజీఎన్ఎఫ్) ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని పీజీఎన్ఎఫ్ ప్రతినిధి డాక్టర్ కొర్రపాటి సుధాకర్‌కు ఉపాధ్యాయులు వివరించారు. దీంతో ఆయన పీజీఎన్ఎఫ్ సైకిల్ బ్యాంక్ ద్వారా 25 మందికి సైకిళ్లు పంపిణీ చేశారు. జాళ్లపాలెం స్కూల్ హెచ్‌ఎం మంచికంటి వెంకటేష్ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెదకళ్లగుంట జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎండ్లూరి శ్రీనివాసరావు, పీఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- డిసెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక క్యాంపుల్లో పాల్గొనండి
- కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పిలుపు


వైఎస్సార్ సీపీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

కనిగిరి రూరల్: ఓటర్ల నమోదు ప్రక్రియపై వైఎస్సార్ సీపీ శ్రేణులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కనిగిరి ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్‌యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన ఓటర్ల జాబితా, చేర్పులు, మార్పులపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో సమన్వయంగా పనిచేయాలన్నారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో పోలింగ్ స్టేషన్లలో జరిగే ప్రత్యేక క్యాంపుల్లో బీఎల్ఏలు అందరూ పాల్గొనాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితాలను పరిశీలించాలని సూచించారు. బీఎల్ఏ పూర్తిగా ఓటర్ల నమోదు ప్రక్రియపై దృష్టి సారించాలని చెప్పారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లను చేర్పించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలన్నారు. బోగస్ ఓటర్లు, డబుల్ ఓటర్లపై తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జీ బొర్రారెడ్డి, శీలం సుదర్శన్, ఏరువ నర్సింహచౌదరి, మేకల మాల్యాద్రి, గుర్రం మాల్యాద్రి, మహేష్ నాగ్, రాజశేఖర్‌రెడ్డి, మోహన్‌రావు, వై.మోహన్‌రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, చెన్న కృష్ణయ్య, సైకం వెంకటేశ్వరరెడ్డి, ఓగూరి ప్రసాద్, ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి పంచాయతీ నాయకులతో ఓటర్ల జాబితా, బూత్ స్థాయిలో కొత్త ఓట్ల చేర్పులకు తీసుకోవాల్సిన చర్యలు, ఓటర్ల పరిశీలన, తదితర అంశాలపై ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ సమీక్షించారు.

చెడు వ్యసనాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు


మాట్లాడుతున్న డీఎస్పీ రామరాజు

కనిగిరి రూరల్: చెడు వ్యసనాలకు బానిసై యువత, విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని కనిగిరి డీఎస్పీ రత్నాకర రామరాజు అన్నారు. స్థానిక ఎంఎస్‌ఎం(జీసీఅండ్‌వైపీఎన్) డిగ్రీ కళాశాలలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఆర్.రామరాజు మాట్లాడుతూ చెడు అలవాట్లతో భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. డ్రగ్స్, రాగింగ్, ఈవ్‌టీజింగ్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. దిశ యాప్, రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైం గురించి వివరించారు. మంచి భవిష్యత్తు పొందాలంటే చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్సై కే మాధవరావు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉరేసుకుని అంగన్‌వాడీ టీచర్ ఆత్మహత్య

కనిగిరి రూరల్: ఉరేసుకుని అంగన్‌వాడీ టీచర్ ఎస్‌కే రుఫియా (36) ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం జరిగింది. కనిగిరి పట్టణంలోని ఇందిరాకాలనీకి చెందిన ఎస్‌కే రుఫియా 1వ వార్డులోని అంగన్‌వాడీ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తోంది. కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతోంది. ఈ క్రమంలో బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కిచన్‌లో చీరతో ఫ్యానుకు ఉరేసుకుని మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ మేరకు ఎస్సై కే మాధవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

